SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజినల్ ఆఫీస్, హైదరాబాద్
నెం. 157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500009

Ref: RO-HYD/REC/GEN/102/2024-25 **తేదీ:03-06-2024**

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణగ్రహీతలు: 1. **M/s. విజయలక్ష్మి పేపర్స్,** డోర్ నం. 1-9-2, ప్లాట్ నం. 19/4, అజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్-500020 **మరియు** 1వ అంతస్తు, ఇంటి నం. 2-1-18/3, సరస్వతి నగర్ కాలనీ, ఉప్పల్, హైదరాబాద్-500039.

2. **శ్రీ వేంపాటి ప్రతాప్ రెడ్డి,** డోర్ నం. 1-9-2, ప్లాట్ నం. 19/4, అజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్-500020 **మరియు** 1వ అంతస్తు, ఇంటి నం. 2-1-18/3, సరస్వతి నగర్ కాలనీ, ఉప్పల్, హైదరాబాద్-500039.

3. **Ms. వేంపాటి చంద్ర లిఖిత,** డోర్ నం. 1-9-2, ప్లాట్ నం. 19/4, అజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్-500020 **మరియు** 1వ అంతస్తు, ఇంటి నం. 2-1-18/3, సరస్వతి నగర్ కాలనీ, ఉప్పల్, హైదరాబాద్-500039.

హామీదారులు: 4. **శ్రీమతి కొత్తా రమాదేవి,** ఇం.నం. 41-20/2-65, 2వ అంతస్తు, పచ్చమేడ బజార్, కృష్ణలంక, విజయవాడ (అర్బన్), కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520013.

5. **శ్రీమతి బి. శివకుమారి భర్త వెంకటేశ్వర రెడ్డి,** ఇంటి నం. 20-6-67/1, రామలింగేశ్వర పేట, ICE ఫ్యాక్టరీ గేట్, విజయవాడ, గాంధీ నగరం, కృష్ణా, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520003.

పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ సికింద్రాబాద్ (సెక్యూర్డ్ క్రెడిటార్)కు బకాయి దానిపై భవిష్యత్ వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు మొదలగు వాటితో 31-05-2024 నాటికి M/s. విజయలక్ష్మి పేపర్స్ ఖాతాలోని రుణ సదుపాయాలకు సంబంధించి **రూ. 4,88,62,545.22 (నాలుగు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల అరవై రెండు వేల ఐదు వందల నలభై ఐదు రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే)**ల మొత్తాన్ని రాబట్టుకొనుట కొరకు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ సికింద్రాబాద్ (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖాపెట్టిన, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది వుంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **28-06-2024**న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారు/న్యాయవారసులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆస్తి యజమాని పేరు: **శ్రీ వేంపాటి ప్రతాప్ రెడ్డి**

స్థిరాస్తి వివరణ:	ఎస్ఆర్ఒ, ఉప్పల్, సేల్ డీడ్ నం. 645/2015 తేది: 22-01-2015లో మరింత పూర్తిగా వివరించబడిన వేంపాటి ప్రతాప్ రెడ్డికి చెందిన, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఒ ఉప్పల్ పరిధిలోని, రెవెన్యూ మండలం ఘట్‌కేసర్, బోడుప్పల్ గ్రామం/గ్రామ పంచాయతీ వద్ద సర్వే నం.101/భాగం మరియు 114/ భాగంలో గల దానిపై ప్రస్తుతమున్న మరియు అనుబంధంగా ఉన్న అన్ని ఇతర నిర్మాణాలు, అభివృద్ధిచేసినవి, అనుభోగ హక్కులతోపాటు విజయపురి కాలనీ, ప్లాట్ నం. 5 గల 211 చ.గజాల విస్తీర్ణపు భూమి యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: రోడ్డు, తూర్పు: పొరుగువారి భూమి, పశ్చిమం: ప్లాట్ నం.4.
రిజర్వు ధర	**రూ. 69,54,000/- (అరవై తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)**
బయానా (EMD)	**రూ. 6,95,400/- (ఆరు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే). బయానాను 27-06-2024న సా.5.00 గం. లోగా డిపాజిట్ చేయాలి**
బిడ్ పెంపుదల మొత్తం	**రూ. 50,000/-**
వేలం తేది మరియు సమయం	**28-06-2024న ఉ. 11.00 గం.ల నుండి మ. 12.00గం.ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)**
బ్యాంకు తెలిసి తాకట్టు రుణభారాలు	**లేవు**

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వెబ్ పోర్టల్ వెబ్‌సైట్ అనగా **www.southindianbank.com**లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడగలరు. వివరాలు **assets.matexauctions.com**లో కూడా లభిస్తాయి. ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదైనా తదుపరి స్పష్టీకరణ, ఇ-వేలం నియమ నిబంధనలు లేదా బిడ్ల దాఖలు కొరకు ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌ను 09778495589/09000297130 పై సంప్రదించగలరు.

తేది: 03-06-2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
(టీఫీ మేనేజర్)

ఆ లింక్‌లు క్లిక్ చేయవద్దు

సిటీబ్యూరో, జూన్ 3 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ఫలితాలు ఇలా ఉన్నాయి.. ఈ లింక్ ఓపెన్ చేయండి.. పీడీఎఫ్‌లో మొత్తం వివరాలు ఉన్నాయంటూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని సైబర్‌క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. ఎలక్షన్ రిజల్ట్ పేరుతో లింక్‌లు పంపించే వారు అందులో సీక్రెట్ ఫైల్స్ పంపించవచ్చని తద్వారా ఆ లింక్ క్లిక్ చేయగానే మీ బ్యాంకు ఖాతాల వివరాలు అవతలి వాళ్లకు తెలిసే అవకాశాలు ఉన్నాయని పోలీసులు పేర్కొంటున్నారు. ఎన్నికల రిజల్ట్‌తో పాటు డిస్కౌంట్ అఫర్లు, డీల్స్ వంటి వాటిని కూడా క్లిక్ చేయవద్దని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ ఏసీపీ శివ మారుతి తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా నామినేషన్

సిటీబ్యూరో, జూన్ 3(నమస్తే తెలంగాణ) : త్వరలోనే తెలంగాణ రాష్ట్ర యువతను అంతర్జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టర్లుగా తీర్చిదిద్దుతామని జాతీయ క్రీడాకారిణి ముకిరి శృతి పేర్కొన్నారు. సోమవారం వనస్థలిపురంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సీనియర్ అడ్వకేట్ తిరుపతయ్యకు ఎం.శృతి నామినేషన్ పత్రాలను సమర్పించారు. జూన్ 6న జరిగే ఎన్నికల్లో తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

చిలుకూరు బాలాజీని దర్శించుకున్న గవర్నర్

మొయినాబాద్, జూన్ 3 : చిలుకూరు బాలాజీ స్వామిని సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆలయానికి మొదటి సారిగా వచ్చిన ఇన్‌చార్జి గవర్నర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్ స్వాగతం పలికారు.

చిలుకూరి శ్రీవారి సేవలో గవర్నర్ రాధాకృష్ణన్

ఈ గోడ కూలడంతోనే మృతి చెందిన చిన్నారులు.. రోధిస్తున్న చిన్నారుల తల్లులు

అయ్యో.. పాపం

చిన్నారులను చిదిమేసిన మట్టిపెల్లలు

శిథిలావస్థకు చేరిన గోడ కూలి ఇద్దరు చిన్నారులు మృతి
మరో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలు
కన్నీరుమున్నీరైన చిన్నారుల తల్లిదండ్రులు
బాబుల్‌రెడ్డినగర్‌లో విషాదచాయలు

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 3 : శిథిలావస్థకు చేరిన గోడ కూలి ఇద్దరు చిన్నారులు మృతి చెందగా.. మరో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ పి.మధులు తెలిపిన వివరాల ప్రకారం... బిహార్ రాష్ట్రానికి చెందిన నిరుపేదలు గత కొంత కాలంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో నివాసముంటూ స్థానికంగా ఉన్న పారిశ్రామికవాడలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోశిస్తున్నారు. మహ్మద్ నజీమ్ కూతురు నూర్ జహాన్ కటూన్(10), మహ్మద్ అలీ(9), నజీమా(6), మహ్మద్ అక్బర్ కుతూరు అఫ్రీయా పర్వీన్(5), మహ్మద్ అష్జల్ కూతురు అఫ్రీది(3) సోమవారం ఉదయం వారి ఇంటి సమీపంలో ఆడుకుంటున్నారు. అదే ప్రాంతంలో ఉన్న శిథిలావస్థకు చేరిన గోడ ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తడిసిపోయి ఒక్కసారిగా కుప్పకూలి చిన్నారులపై పడింది. ఈ ప్రమాదంలో నూర్ జహాన్ కటూన్(10), అఫ్రీయా పర్వీన్(5) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురు చిన్నారులు మహ్మద్ అలీ, నజీమా, అఫ్రీద్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరీకి తరలించారు. కేసు నమోదు చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అఫ్రీయా పర్వీన్, నూర్ జహాన్ కటూన్

కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు..

అబంశుభం ఎరుగరని చిన్నారులు ఆడుకుంటూ మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. అప్పటి వరకు తమ కళ్ల ముందు ఆడుకున్న చిన్నారులు తిరిగి రాని లోకానికి వెళ్లిపోవడంతో గుండెలు అవిసేలా రోదించారు. దీంతో బాబుల్‌రెడ్డినగర్ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి.

శిథిలాల కింద 11 గంటలు నరకయాతన

పురాతన గోడ కూల్చివేత..
శిథిలాల కింద ఇరుక్కున్న కార్మికుడు
సురక్షితంగా బయటకు తీసిన డీఆర్ఎఫ్ బృందాలు
పేట్ బషీరాబాద్ పీఎస్‌లో అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌పై కేసు నమోదు

కుత్బుల్లాపూర్, జూన్ 3 : నిబంధనలకు విరుద్ధంగా పురాతన గోడను కూల్చివేస్తుండగా కార్మికుడు శిథిలాల కింద ఇరుక్కుని 11 గంటలు నరకయాతన పడ్డాడు. ఈ సంఘటన జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీనిలయ ఎంక్లేవ్ సాయిరాం బృందావన్ అపార్ట్‌మెంట్‌లో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, తోటి కార్మికులు తెలిసిన వివరాల ప్రకారం... మహబూబాబాద్ జిల్లా పూర్వి మండలం నేరేడు గ్రామశివారు కాకులబోడ తండాకు చెందిన బానోత్ రెడ్డి(35) బతుకుదెరువు నిమిత్తం నగరానికి వలస వచ్చి కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేస్-2 రింగ్‌రోడ్ సమీపంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. అడ్డాపై రోజూవారికూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోశించుకుంటున్నాడు. కాగా గత 13 ఏండ్ల కిందట జీడిమెట్ల డివిజన్ శ్రీనిలయ ఎంక్లేవ్ సాయిరాం బృందావన్ అపార్ట్‌మెంట్ నిర్మించారు. గోడకు పగుళ్లు రావడంతో దాన్ని తీసేసి.. రిటైనింగ్ గోడను రాడ్లతో నిర్మించాలని అపార్ట్‌మెంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పూనుకున్నారు. ఇందులో భాగంగా లేబర్ అడ్డాపై పనిచేసే బానోత్‌రెడ్డి, గణేశ్, ఎల్లయ్య, కుమార్, రాజును తీసుకువచ్చి పనులు చేయిస్తున్నారు. సోమవారం డ్రిల్లింగ్ మిషన్‌తో తవ్వకాలు చేపట్టడంతో దానికి ఆనుకొని ఉన్న గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. పునాధిలో ఉన్న బానోత్‌రెడ్డిపై శిథిలాలు పడటంతో అందులోనే ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న డీఆర్ఎఫ్, మున్సిపల్, పోలీస్ యంత్రాంగం, ఆరోగ్య సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని శిథిలాల కింద ఇరుక్కుపోయిన బానోత్‌రెడ్డిని ఎలాంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా బయటకు తీశారు. కాగా డీసీ నర్సింహా ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు అసోసియేషన్ కమిటీ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయ్‌వర్ధన్ తెలిపారు.

గోడకూలి కాళ్లపై పడడంతో శిథిలాల కింద ఇరుక్కుపోయిన కార్మికుడు బానోత్ రెడ్డి

ముందస్తు అనుమతి తీసుకోలేదు :

నర్సింహా, ఉప కమిషనర్, కుత్బుల్లాపూర్ సర్కిల్

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సెల్లార్ల తవ్వకాలు, మరమ్మతులు చేపట్టరాదని నిబంధనలు ఉన్నాయి. అయినప్పటికీ సంబంధిత అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు ఇష్టానుసారంగా మరమ్మతులు చేపట్టారు. దీనిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

బాధిత కార్మికుడిని బయటకు తీసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందం ప్రతినిధులు

మద్యం మత్తులో గొడవ.. ఒకరి పరిస్థితి విషమం

బంజారాహిల్స్, జూన్ 3 : మద్యం మత్తులో ఇరు వర్గాల మధ్యన తలెత్తిన గొడవ పరస్పరం దాడులకు దారితీసింది. ఘటనలో 13మందిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వెంకటగిరికి చెందిన రియాజ్ ఖాన్(24) స్థానిక అఫ్సర్ టెంట్‌హౌజ్‌లో వర్కర్. ఈనెల 2న తెల్లవారుజామున శంషాబాద్‌లో ఈవెంట్ పూర్తయిన తర్వాత సామగ్రితో వెంకటగిరిలోని షాపు వద్దకు వచ్చాడు. తన స్నేహితులు మధు, నదీమ్‌తో కలిసి సామగ్రి అన్‌లోడ్ చేశారు. సమీపంలో ఉన్న టీ స్టాల్ వద్దకు బైక్‌లపై వెళ్లారు. అదే సమయంలో ఫతేనగర్‌లోని ఓ ఫ్లాట్‌లో స్నేహితుడి బర్త్‌డేలో మద్యం సేవించి టిఫిన్ చేసేందుకు వెంకటగిరికి వచ్చిన దేవరపల్లి పృథ్వీ(25), పార్థివ్(23), జి.ఈశ్వర్(24), దేశాయ్ శివ వర్ధన్(24) ఎదురుపడ్డారు. బైక్ ర్యాష్ డ్రైవింగ్ విషయంలో ఇరు వర్గాల మధ్య గొడవ తలెత్తింది. సమీపంలోని కేకే వైన్స్ వద్ద గుమిగూడిన ఇరువర్గాలు కర్రలతో దాడులకు దిగారు. రియాజ్ ఖాన్‌తో పాటు మరో 9మందితో ఫతేనగర్‌నుంచి వచ్చిన నలుగురు యువకులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ఘటనలో రియాజ్ ఖాన్‌తో పాటు ఇరువర్గాలకు చెందిన యువకులు తీవ్రంగా గాయపడ్డారు. పరస్పరం ఫిర్యాదు చేసుకోవడంతో ఘటనపై వేర్వేరుగా కేసులు నమోదు చేసిన పోలీసులు రెండు వర్గాలకు చెందిన 13మందిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రియాజ్ పరిస్థితి విషమంగా ఉన్నదని వైద్యులు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న నాగోల్ పోలీస్‌స్టేషన్ సీఐ పరశురాం

చైన్ స్నాచర్స్ రిమాండ్

మన్సూరాబాద్, జూన్ 3 : నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 1న జరిగిన చైన్‌స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించారు. కేసుతో ప్రమేయం ఉన్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 5 తులాల బంగారు గొలుసు, 3 మొబైల్ ఫోన్లు, బైకు స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ పరశురాం వివరాలు వెల్లడించారు. ఎల్బీనగర్, ఎన్టీఆర్ నగర్‌కు చెందిన మునగాల శివారెడ్డి (28) వృత్తిరీత్య క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. నల్గొండ జిల్లా, కనగల్ మండలం, బాబాసాహెబ్ గూడెంకు చెందిన సుంకిరెడ్డి శశిధర్‌రెడ్డి అలియాస్ శశిధర్ (30) కారు డ్రైవర్. నల్గొండ టౌన్, శ్రీనగర్‌కాలనీకి చెందిన దేవులపల్లి సాయికుమార్‌రెడ్డి (20) చదువుకుంటున్నాడు. శివారెడ్డి, శశిధర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి మిత్రులు. జల్సాలకు అలవాటు పడ్డారు. తమ కోరికలను తీర్చుకునేందుకు దొంగతనాలు చేయాలని పథకం వేసుకున్నారు. మునగాల శివారెడ్డి, శశిధర్‌రెడ్డి పాత నేరస్తులు. దొంగతనం చేసేందుకు మునగాల శివారెడ్డి సూత్రదారిగా వ్యవహరించాడు. ముగ్గురు ఎన్టీఆర్‌నగర్‌లోని శివారెడ్డి ఇంట్లో సమావేశమయ్యారు. నగర శివారు కాలనీల్లో ఒంటరిగా ఉండే మహిళల మెడలోని బంగారు ఆభరణాలను దొంగలించాలని పథకం వేసుకున్నారు. ఇటీవల కాలంలో పలుమార్లు నగర శివారు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారు. శివారెడ్డి ఇచ్చిన సూచనలతో చైన్‌స్నాచింగ్‌కు పాల్పడేందుకు బైకుపై శశిధర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి ఈనెల 1న అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మర్రిపల్లి గ్రామానికి చేరుకున్నారు. గడ్డం కౌసల్య (86) అనే వృద్ధురాలు మారేడు చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తుంది. అక్కడికి చేరుకున్న శశిధర్‌రెడ్డి, సాయికుమార్‌రెడ్డి అద్దెకు ఇండ్లు ఏమైనా దొరుకుతాయా అంటూ వృద్ధురాలిని అడిగారు. ఆమె సమాధానం చెప్పే లోపు బైకుపై వెనుక కూర్చున్న సాయికుమార్‌రెడ్డి కౌసల్య మెడలోని 5 తులాల బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నాగోల్ పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. సీసీటీవీ కెమెరాల్లో లభించిన ఆధారాలతో నిందితులపై నిఘాపెట్టారు. నాగోల్‌లోని గౌరెల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం నిందితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా చైన్ స్నాచింగ్ విషయం బయటపడింది. నిందితులు మునగాల శివారెడ్డి, సుంకిరెడ్డి శశిధర్‌రెడ్డి, దేవులపల్లి సాయికుమార్‌రెడ్డిని అరెస్టుచేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ బ్యాంక్‌లో చోరీకి యత్నం

కేపీహెచ్‌బీ కాలనీలో ఘటన

లాకర్‌ను కట్‌చేసిన దృశ్యం

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 3 : ఎస్‌బీఐ బ్యాంక్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించి విఫలమైన సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ వెంకటేశ్వర్ రావు, డీఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని కేపీఆర్ క్లాంపెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్ కొనసాగుతుంది. ఆదివారం రాత్రి 1 నుంచి 2 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు.. ఎస్‌బీఐ బ్యాంక్ వెనుకాల ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల గ్రౌండ్ ప్రహరీ గోడవైపు బ్యాంకు భవనం కిటికి గ్రిల్‌ను గ్యాస్ కట్టర్ సహాయంతో కట్‌చేసి బ్యాంక్ లోపలికి దూరారు. లోపలికి వెళ్లిన తర్వాత సీసీ కెమెరాలకు బ్లాక్ స్ప్రే చేశారు. వెంట తెచ్చుకున్న కట్టర్ సహాయంతో లాకర్‌ను తెరిచే ప్రయత్నం చేయగా ఓపెన్ కాలేదు. కుక్కలు వాసన పసిగట్టకుండా ఉండేందుకు.. బ్యాంక్ పరిసరాల్లో కారంపొడి చల్లి పారిపోయారు. విషయం తెలుసుకున్న బ్యాంక్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. బ్యాంక్‌లో దొంగతనానికి ఇద్దరూ వ్యక్తులు వచ్చి ఉండవచ్చని.. పక్కా ప్లాన్‌తోనే దొంగతనానికి యత్నించినట్లు తెలుస్తుందని పోలీసులు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. **NT-334110**

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. **NT-334207**

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. **NT-328144**

INSURANCE ADVISOR

★Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054. **NT-334107**

GOLD RELEASE

★మీ బంగారం ముత్తూట్, మణప్పరం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. **NT-327656**

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. **NT-327838**

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 07/07 - అమరనాథ్ + నవదేవి యాత్ర; ★20/09 - చార్‌ధామ్ యాత్ర; ★కార్తీకం 06/11 - కాశీ యాత్ర @ 9908844377. **NT-334106**

★మహదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377. **NT-339515**

PLOT FOR SALE

★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. **NT-320393**

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. **NT-327828**

రెసిడెన్షియల్ ప్లాట్లు

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. **NT-320394**

WANTED

jobs Apply Now!

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. **NT-016**

★ప్రముఖ ISO సర్టిఫైడ్ సంస్థ నందు పని చేయుటకు నిరుద్యోగ యువకులు మరియు హెల్పర్స్, సూపర్‌వైజర్స్ మరియు మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. Ph: 7675910480. **NT-334220**

★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996. **NT-334139**

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు. జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హాస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. Ph: 9030121804. **NT-311995**

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. **NT-327629**

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. **NT-327729-All**

TEACHERS REQUIRED

★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284. **NT-334223**

CHANGE OF NAME

★I, VEMURI ARUNA, W/o. Vemuri Madhava, R/o. Plot No. 371, 5th Cross, East Kakatiya Nagar, Neredmet, Hyderabad-56. Henceforth Changed My Surname as SUSARLA ARUNA. **NT-Paramesh**

★I, PITTALA NARESH, F/o. Mithun Chakravarthi, H.No. 2-20-114/1/A, New Ramnagar Colony, chilkanagar, Uppal-39. Changed My Son Name PITTALA VIPLAV RANADHEER, S/o. Pittala Naresh. **NT-334206**

★I, VENKATA KIRAN OMKARAM, S/o. Venkateswarlu Omkaram, P.No. 230, F.No. 302, Shir